



# జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసిన హరీష్ నాయక్

**కేసముద్రం,జనవరి 2, (తరంగాలు)**
జాతీయ ఎస్టి కమిషనర్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కేసముద్రం మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐసిఎఆర్– డ్కెరెక్టరేట్ అఫ్ పౌల్ట్రీ రీసెర్చ్ తో సమావేశమయ్యారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పర్యటనలో భాగంగా జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ఐసిఎఆర్– డ్కెరెక్టరేట్ అఫ్ పౌల్ట్రీ రీసెర్చ్ ను పర్యటించిన అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింద. డైరెక్టర్ డా”ఆర్ ఎన్ చట్టర్జీ వివిధ విభాగాల అధికారులతో మరియు ఎస్ టి ఉద్యోగులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ తోపాటు కేసముద్రం మండల మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ కూడ పాల్గొన్నారు.

